660) నాట

ప॥ వీధి వీధి వాడే వాడే వీడే వీడే చెలగీని । ఆదిదేవుడు శ్రీవేంకటాద్రిమీదటను ॥

చ॥ గరుడధ్వజంబదె ఘనవిష్ణురథమదె । సరి శంఖచక్రములు శార్ఙ్గమునదె ।
హరి యందుమీదటను ఆయిత్తమై యున్నాడదె । అరులనెల్ల గెలిచి అమరుల గావను ॥

చ॥ సారథి యల్ల వాడె చాలి రణభేరి యదె । అరయ నిరుమేలా బ్రహ్మాదులు వారే ।
పేరుకొన్న వేదములబిరుదుపద్యములవె । శ్రీరమణుడు మెరసె చిక్కులు వాపగను ।

చ॥ ఆటలు బాటలు నవె అచ్చరలేమలు వారె । చాటున నలమేల్మంగసంగడి నదె ।
యీటులేని శ్రీవేంకటేశు డేగీ నల్లనాడె । కోటానుగోటిదాసులకోరిక లీడేర్చను ॥